www.prepp.in

Prepp
Your Personal Exams Guide



TELUGU

CS (Main) Exam

**( Compulsory )**

Time Allowed : Three Hours

Maximum Marks : 300

**QUESTION PAPER SPECIFIC INSTRUCTIONS**

**Please read each of the following instructions carefully before attempting questions**

All the questions are to be attempted.

The number of marks carried by a question/part is indicated against it.

Answer must be written in TELUGU (Telugu Script) unless otherwise directed in the question.

Word limit in questions, wherever specified, should be adhered to and if answered in much longer or shorter than the prescribed length, marks may be deducted.

Any page or portion of the page left blank in the Question-cum-Answer Booklet must be clearly struck off.

www.prepp.in

Prepp
Your Personal Exams Guide

**1.** ఈ క్రింది అంశాలలో ఒకదానిని గురించి సుమారు ఆరువందల *(600)* పదాలలో ఒక వ్యాసాన్ని రాయండి : 100

*(a)* రాజకీయాలలో మహిళల పాత్ర

*(b)* చైనా ఆర్థికాభివృద్ధితో భారతదేశం భయపడాలా?

*(c)* విడాకులకు భారతీయ సమాజంలో పెరుగుతున్న ఆమోదం

*(d)* కఠిన చట్టాల ద్వారా నైతికత బలపడుతుందా?

**2.** క్రింది ప్రస్తావికను శ్రద్ధగా చదివి, చివర ఇచ్చిన ప్రశ్నలకు సరైన సమాధానాలను మీ సొంత మాటలలో రాయండి : 12×5=60

శతాబ్దాల క్రితమే అనేక కారణాలతో భౌగోళిక స్థాయిలో ఒక ప్రాంతం నుండి వేరొక ప్రాంతానికి మానవుల వలస ప్రారంభమయింది. పచ్చిక నేలలు; పచ్చని పొలాల అన్వేషణ; పీడన, హింసల నుండి తప్పించుకుని పారిపోవడం; స్వీయ విశ్వాసాల, వ్యక్తీకరణల స్వేచ్ఛాకాంక్ష; లేదా సంచారప్రీతి మొదలైన కారణాలతో వలసలు ప్రారంభమైయ్యాయి. సంచార క్రమంలో దారి పొడుగునా వలస మానవులు తమ సాంస్కృతిక మూలాలను పరిరక్షించుకుంటూ రావడంతో పాటు, ప్రచారం చేస్తూ, వికసింపజేస్తూ కొత్త ప్రాంతాలకు ప్రస్థానమయ్యారు. మార్గమధ్యంలో వారు ఇతర తెగలతో తలపడ్డారు. కయ్యము ద్వారానో, వియ్యము ద్వారానో, వర్తకము ద్వారానో, వ్యాపార వ్యవహారాల ద్వారానో వివిధ తెగలు కలగలిసి పోయాయి.

ప్రారంభంలో తెగల మధ్య కలహాలు, జాతుల మధ్య యుద్ధాల దశ ఒకటి ఉండింది. కాలక్రమంలో అంతా సద్దు మణిగింది. సర్దుకుపోవడం మొదలయింది. సహజీవనదశ ప్రారంభమయింది. శాంతిని ప్రబోధించే లలితకళలు, చేతివృత్తులు వర్ధిల్ల సాగాయి. ఆదానప్రదానాలు మానవ సంబంధాల వాహికలుగా మారాయి. సాంస్కృతిక ఆధిపత్యాలకు తావులేని స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రతి సమూహం ఒక బహుముఖీన సమాజంలో భాగమయింది. దాంతో మంగోలియా ప్రజలు అలస్కా దీవులను దాటి ఉంటారు. ఆంగ్లో-సాక్సన్ ప్రజలు బ్రిటన్ వైపు వెళ్ళి ఉంటారు. అలాగే బహుశా ప్రవక్త మోజెస్ తాను ఎంపిక చేసుకున్న ప్రజలను పవిత్ర భూమి వైపు, లేదా వాగ్దానము చేసిన భూమిని అన్వేషిస్తూ నడిపించి ఉంటాడు. అలాగే బహుశా కొలంబస్ ఐరోపా దేశాలను భౌగోళిక సాహసం దిశగా నడిపించి ఉంటాడు. అప్పట్నించి క్రమంగా ఇతర దేశాలను మరియు సంస్కృతులను జయించడానికి వలస ఒక సాధనంగా మారింది. విజేతల సాంస్కృతిక అధిపత్యం మొదలయింది. నేడు ఒక దేశం నుండి మరో దేశానికి గరిష్ఠ స్థాయిలో కొనసాగుతున్న మానవుల వలసలకు వాణిజ్యం మరియు వ్యాపారం ప్రధానమైన ఉద్దేశ్యాలు. ఇవన్నీ సాంస్కృతిక సమ్మేళనానికి దృష్టాంతాలు. ప్రతి ప్రజా సమూహం తన ఆనువంశిక స్వభావాన్ని, సహజ జ్ఞానాన్ని, స్వదేశ ప్రీతిని కలిగి ఉంటుంది. ఒకటి రెండు తరాల పాటు పాత అనుబంధాల ఛాయలు ప్రస్ఫుటమవుతుంటాయి. రానున్న మరో శతాబ్దానికి ఈ ప్రాంతీయ అనుబంధాలు, స్వదేశ ప్రీతి భావి తరాలలో కొనసాగుతుందో, లేదో ఊహించడం కష్టం. ప్రస్తుతం ఎక్కడ మీరు నివసిస్తున్నారో, అదే మీ ప్రాంతమవుతుంది. కొత్త స్థానికతలోని మంచి చెడులకు, వాస్తవికతకు అలవాటు పడిపోతారు. స్థానికత భౌగోళికతలో లీనమవుతుంది. అయినా తమ పాత అస్తిత్వంతో కొనసాగేవారు కొందరుంటారు. అన్ని చోట్లా ఒక కొత్త జీవన విధానం స్థిరపడిపోతుంది. ఇప్పటికే రూపొందుతున్న సరికొత్తతరం, ప్రాభవాన్ని కోల్పోతున్న పాత అస్తిత్వాభిమానాల నుండి విముక్తమై, ముందు చూపుతో వ్యవహరిస్తున్నది. ఏ పురుషుడు లేదా స్త్రీ దీర్ఘకాలం పాటు ఏకాంతవాసంలో జీవించలేరు, చివరకు సంస్కృతి కూడా.

కేంద్రోన్ముఖమైన మరియు కేంద్ర విముఖమైన శక్తులు కొంత కాలం పాటు క్రియాశీలంగా ఉండవచ్చు. లెక్కకు మిక్కిలి అగణిత తరాలు అస్తిత్వంలోకి రావడానికి ప్రార్థనల వెనుక ప్రార్థనలు చేసి ఉంటాయి. ప్రతి పౌరుడు బయటి శక్తుల ప్రభావానికి లోను కాకుండా తన స్వంత నమ్మకాలను ఖచ్చితంగా భద్రపరుచుకొనడానికి ప్రయత్నించి ఉంటాడు. అయితే ఈ విషయంలో ఎదురైన అతి సున్నితమైన, గాయపడిన, ఎంతో సూక్ష్మమైన అయాచితమైన ప్రతిక్రియలు మనకు తెలుసు. ఎంతో స్వతంత్రత, ఒక్కోసారి మరెంతో పరాధీనత. జన్యువులు, డిఎన్ఏ మరియు ఆర్ఎన్ఏలు ఇప్పటికే దృఢమైన బంధాలు. గతంలో ఏమి జరిగిందో ప్రతి నరానికీ జ్ఞాపకం ఉంది. ఇతరులు ఏ మాలోచిస్తున్నారో, ఏం చెబుతున్నారో, ఏం చేస్తున్నారో గ్రహించగల శక్తి శరీరానికీ, మెదడుకూ మరియు ఆధ్యాత్మిక వ్యక్తిత్వానికున్నది. అమాయకత్వం, అజ్ఞానం మూలంగా జాతులు భయపడతాయి. భయం ద్వేషాన్ని సృష్టిస్తుంది. ద్వేషం

www.prepp.in

ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తుంది. దాంతో క్రమంగా మృత్యువుకు దారి తీస్తుంది. సుదూర గతంలో ఎన్నో ప్రాచీన సంస్కృతులు ఈ క్రమంలోనే అంతమై ఉంటాయి. మనుగడ కొనసాగించాలంటే ఒకరు వేరొకరిని, వారు సరకప్రాయమైనా సరే, స్వీకరించాలి.

<u>ప్రశ్నలు :</u>

(a) తాము అడుగుపెట్టిన ప్రాంతంలో వలస మానవులు అక్కడి ప్రజలతో తొలుత ఎలా వ్యవహరించారు?

(b) ఆదిమ కాలంలో ప్రజలు వలస వెళ్ళడానికి కారణాలేమిటి? అప్పటి వలసలకు, ఇప్పుడు కొనసాగుతున్న సమకాలీన వలసలకు తేడా ఏమిటి?

(c) సంస్కృతులు ఒకదానితో ఒకటి ఎలా కలిసి పోయాయి?

(d) అనేక ప్రాచీన సంస్కృతులు ఎలా అంతరించాయి?

(e) ఏ సంస్కృతి అయినా ఒంటరిగా కొనసాగడం సాధ్యం కాదని వ్యాసకర్త ఎందుకంటున్నారు?

**3.** క్రింది ఖండికను చదివి, అర్థం చేసుకుని, ఉన్నదాని కంటే మూడోవంతు పరిమాణానికి తగ్గించి, సంక్షిప్త వ్యాసాన్ని రాయండి. సూచనకు భిన్నంగా ఎక్కువ రాసినా, మరీ తక్కువ రాసినా మార్కులు తగ్గించబడతాయి. శీర్షిక అవసరం లేదు : 60

ఒక ఉద్యోగానికి దరఖాస్తు పంపుతున్నప్పుడు కానీ, మన రెస్యూమ్ (సంక్షిప్త జీవన పరిచయ పత్రం) తయారు చేస్తున్నప్పుడు కానీ మనం సాధారణంగా మన అనుభవం, నేపథ్యం, వ్యక్తిత్వానికి సంబంధించిన మంచి విషయాలను మాత్రమే ప్రముఖంగా పేర్కొంటాం. చాలామంది తమ ఉద్యోగ ప్రస్థానంలోని ఎగుడుదిగుడులను, ఎదురైన సమస్యలను దాచిపెట్టి, సాధించిన ఘన విజయాలను మాత్రమే ప్రకటిస్తారు. ఇలాంటి రెస్యూమ్‌లను పై అధికారి చదివినప్పుడు, ప్రతి ఒక్కరూ తమను తాము అనన్య సామాన్యమైన అతి గొప్ప వ్యక్తులుగా వర్ణించుకున్నారని భావిస్తారు. ఉద్యోగాన్ని పొందడానికి మనమే సర్వవిధాలుగా అర్హులమని ప్రకటించుకునే ప్రయత్నం చేస్తాం.

ఈ సందర్భంలోనే క్రీడా జగత్తుకు సంబంధించిన ఒక వాస్తవ గాథను ప్రస్తావించుకుందాం. ఒక విశ్వవిద్యాలయ ఫుట్‌బాల్ జట్టు తన నైపుణ్యాన్ని పెంచుకోడానికి పరుగు అభ్యాసం చేస్తున్నది. ఒక క్రీడాకారుడికి లైన్‌మాన్ బాధ్యత లభించింది. నియంత్రణరేఖ రక్షణ బాధ్యత అది. అతనొక పొడుగు క్రీడాకారుడు. తన బాధ్యతకు తగిన వ్యక్తి అనీ, జట్టులో అతి వేగంగా పరుగెత్తే లైన్‌మాన్ అనీ అతనికి గుర్తింపు ఉంది.

ఒక రోజు అతను తన శిక్షకుడి (కోచ్) వద్దకు వెళ్ళి, పరుగు క్రీడా బృందంతో పాటు తాను పోటీ పడవచ్చా? అని అడిగాడు. దాంతో శిక్షకుడు అతడికి శిక్ష విధించాడు. లైన్‌మాన్‌లో పట్టుదల పెరిగింది. ప్రతి రోజూ పరుగు బృందంలో పోటీ పడుతూ పరుగెడుతున్నాడు, కానీ వెనుకబడుతున్నాడు. రోజెనక రోజూ అతను క్రమం తప్పకుండా పరుగు క్రీడాకారుల బృందంతో పోటీ పడుతూనే ఉన్నాడు. పరుగెడుతూ, వెనుకబడుతూనే ఉన్నాడు. ఇది ఊహించిన విషయమే. ఎందుకంటే లైన్‌మెన్లు పరుగు బృందమంత వేగంగా పరుగెత్తలేరు.

ఇది వింతగా ఉందని శిక్షకుడు (కోచ్) ఆలోచిస్తున్నాడు. తనను తాను ప్రశ్నించుకున్నాడు – "ఎందుకీ ఫుట్‌బాల్ క్రీడాకారుడు నిపుణత గల పరుగు క్రీడా బృందంతో పోటీ పడాలనుకుంటున్నాడు? ప్రతిసారీ వెనుకబడుతూనే ఉన్నాడు కదా! తోటి లైన్‌మెన్‌లతో పోటీ పడినప్పుడు అతనే ముందుంటున్నాడు".

శిక్షకుడు (కోచ్) ఆ యువకుడ్ని గమనిస్తూనే ఉన్నాడు. లైన్‌మాన్ బాధ్యతల్లో ఉన్న క్రీడాకారుడు పరుగు క్రీడాకారులతో పోటీ పడుతూనే ఉన్నాడు, వెనుకబడుతూనే ఉన్నాడు. చాలా రోజులు గమనించిన శిక్షకుడు అతడితో అడిగాడు – "తోటి లైన్‌మాన్‌లతో పోటీ పడి గెలవగలవు కదా! పరుగు బృందంతో పోటీ పడుతూ ఓడిపోవడం ఎందుకు?"

www.prepp.in

Prepp
Your Personal Exams Guide

ఫుట్‌బాల్ క్రీడాకారుడి సమాధానం విని శిక్షకుడు ఆశ్చర్యపోయాడు. ఆ యువకుడు అన్నాడు – "నేను లైన్‌మాన్‌లను అధిగమించే లక్ష్యం పెట్టుకోలేదు. ఇదివరకే అది సాధించి ఉన్నాను. ఇంకా వేగంగా ఎలా పరుగెత్తాలో ఇక్కడ ప్రయత్నం చేస్తున్నాను. మీరు గమనించే ఉంటారు సార్! ప్రతి రోజూ పరుగు బృందంతో పోటీలో నా వైఫల్యాన్ని క్రమంగా తగ్గించుకుంటూ వస్తున్నాను".

ఇందులో మన చేతనాత్మక ప్రగతి రహస్యం ఇమిడి ఉంది. మనం మన దైనందిన కార్యకలాపాల్లో ఎల్లప్పుడూ అత్యుత్తమంగానే కనబడుతుంటాం, అదే ఆధ్యాత్మిక కార్యంలో, దేవుడి ఎదుట మనల్ని మనం దాచుకోలేం. మన పురోగతి అంతా దేవుని ముందు తెరిచిన పుస్తకం. మన చిత్తశుద్ధితో కూడిన ప్రయత్నాల వలన మాత్రమే ఆధ్యాత్మిక ప్రగతికి దేవుడి అనుగ్రహాన్ని పొందుతాం. సృష్టికర్త ముందు మన ఆధ్యాత్మిక జయాపజయాలను దాచుకోలేం కదా!

ఫుట్‌బాల్ ఆటగాడు, గతవైభవ స్వప్నాల్లో బతుకుతూ పురోగతిని సాధించలేమన్న వాస్తవాన్ని గ్రహించాడు. తనను తాను సవాలు చేసుకుంటూ అభివృద్ధిని సాధిస్తానని అతనికి తెలుసు. ఒక రన్నర్‌గా తన బలహీనత ఏమిటో చూసుకున్నాడు. పురోగమించడానికి శ్రమించాడు. తాను లక్ష్యించుకున్న రంగంలో తనకన్నా ప్రతిభావంతులతో పోటీ పడడం ద్వారా తన లోపాలు తనకు కనబడ్డాయి. వాటిని అధిగమించడానికి శ్రమించాడు. తాను వృద్ధిచెందిన తర్వాత పొగడ్తలనూ, ప్రశంసలనూ ఆశించలేదు.

ఫుట్‌బాల్ ఆటగాడు, ఇతర పరుగు క్రీడాకారులు ఏం చేస్తున్నారో చూశాడు, తన సామర్థ్యాన్ని వృద్ధి చేసుకోడానికి పరిశ్రమించాడు. ప్రతి పరాజయం, తదుపరి ప్రయత్నానికి ఏం చేయాలో అతనికి సూచించింది. దాంతో ప్రతి ప్రయత్నంలోనూ కొంత పురోగతిని సాధించాడు. మన పరాజయాలను మనం సమీక్షించుకుంటే, ప్రతి రోజూ వాటిని అధిగమించడానికి మనం ఏం చేయాలో తెలుసుకుంటాం. తద్వారా, మన ప్రయత్నాలతో నిన్నటి కన్నా నేడు మన వైఫల్యాలను తగ్గించుకుంటాం. కొంత కాలానికి అంతిమంగా పరాజయాన్ని జయించి, నిర్దేశిత లక్ష్యాన్ని సాధించగలుగుతాం.

మనం దేవుని ముందు మన వైఫల్యాలను దాచలేం, అతడన్నీ చూస్తూనే ఉంటాడు. వాటిని అధిగమించడానికి చిత్తశుద్ధితో కూడిన మన ప్రయత్నాలను దేవుడు ఆశిస్తాడు. నిజాయతీగా మనం ప్రయత్నించినప్పటికీ సాధించలేనప్పుడు దేవుడు మన చిత్తశుద్ధిని గుర్తిస్తాడు. అప్పుడు మనపట్ల దయతో, సానుభూతితో దేవుడు ప్రతిస్పందిస్తాడు. అయినప్పటికీ మనమింకా అవస్థపడుతూ ఉంటే, మనకు సహాయం లభిస్తుంది. పరాజయాలను అధిగమించే స్థైర్యాన్ని దేవుడు మనకిస్తాడు. దానితో వైఫల్యాలను తరిమివేసి, మనం పురోగతిని సాధిస్తాం.

**4.** ఈ క్రింది ఆంగ్ల ప్రస్తావికను తెలుగులోకి అనువదించండి : 20

Most people involved in the film production industry know that there is a constant evolution. The change is in the way movies are made, discovered, marketed, distributed, shown, and seen. Following independence in 1947, the 1950s and 60s are regarded as the 'Golden Age' of Indian cinema in terms of films, stars, music and lyrics. The genre was loosely defined, the most popular being 'socials', films which addressed the social problems of citizens in the newly developing state. In the mid-1960s, camera technology revolutionized the documentary method by enabling the synchronized recording of image and sound. Today, CINEMA 4D users are free to create scenes without worrying about the size of objects or how many objects are in the scene, shaded settings, texture size, multipass-rendering or eye-catching particle systems.

Until the 1960s, filmmaking companies, many of whom owned studios, dominated the film industry. Artistes and technicians were either their employees or were contracted on a long-term basis. Since the 1960s, however, most performers went the freelance way, resulting in the star system and huge escalations in film production costs. Financing deals in the industry also started becoming murkier

www.prepp.in

Prepp
Your Personal Exams Guide

and murkier, since then. According to estimates, the Indian film industry has an annual turnover of ₹ 60 billion. It employs more than 6 million people, most of whom are contract workers as opposed to regular employees. In the late 1990s, it was recognized as an industry.

More money impacted the perception, visual representation, and definitions of reality. Like any other media of mass communication, the themes are relevant to their times.

Thus, filmmaking became more expensive and riskier. As opposed to the time of the Gemini Studios, when only 5 percent of a movie was shot outdoor, filmmakers often select overseas locations in order to create greater realism, manage costs more efficiently or source people and props. Filmmakers spend considerable time scouting for the perfect location.

**5.** ఈ క్రింది తెలుగు ప్రస్తావికను ఆంగ్లంలోనికి అనువదించండి : 20

ప్రజల ఉల్లాస అనుభూతులను తట్టి లేపడానికి హాస్యం ఒక అర్హత లేదా మానవ స్వభావం. కాలక్షేప రూపానికి పర్యాయపదం. ఊహలను ప్రేరేపించడానికి, ప్రజలు నవ్వడానికి లేదా ఆనందానుభూతిని పొందడానికి హాస్యం ఒక మానవ అభివ్యక్తి.

విమర్శ ఒక తీర్పు ప్రక్రియ, లేదా ప్రకటిత వ్యాఖ్యానం. నిర్మాణాత్మక విమర్శ ఒక భావాభివ్యక్తి రూపం. ఒక వ్యక్తి మరో వ్యక్తి ప్రవర్తనను, సామాజిక తప్పిదాన్ని అనియంతృత్వ మార్గంలో సరిదిద్దడానికి ఉపకరించు చతురమైన సాధనం. ఆధిపత్యం లేదా అవమానాలకు వీలులేనిది, కాబట్టి ఇది 'నిర్మాణాత్మకమైనది'. లోపాలను ప్రశాంతంగా, ఔదార్యంతో సరిదిద్దే ప్రక్రియ.

విమర్శకుడు ఉపయోగించే సాధనం అధిక్షేపం. ఇది సాధారణంగా ఛలోక్తి లేదా హాస్యోక్తి. అధిక్షేపానికి ప్రాథమిక ప్రయోజనం హాస్యం కాదు; ఒక సంఘటన, ఒక వ్యక్తి, లేదా ఒక సమూహాన్ని తెలివైన పద్ధతిలో విమర్శించడమే అధిక్షేపం.

అధిక్షేపం అన్నది అతి సంక్షిప్త సాహిత్య పదాల్లో ఒకటి. దీనికి సాధారణంగా ఒక నిర్దిష్ట లక్ష్యం ఉంటుంది, అది ఒక వ్యక్తి కావచ్చు, వ్యక్తుల సమూహం కావచ్చు, ఒక భావన లేదా ఒక ప్రవృత్తి, ఒక సంస్థ లేదా ఒక సామాజిక ఆచారం. వీటిలో ఏదైనా, ఆ నిర్దేశిత లక్ష్యాన్ని పరిహాసం చేయడం.

సాధారణంగా ఆగ్రహం మరియు హాస్యాల సమ్మిశ్రిత రూపం అధిక్షేపం అయినందువలన అది ఆందోళన పరుస్తుంది. ఇది ప్రధానంగా పరిహాసాత్మకం. పరిహాసానికి పరాకాష్ఠ రూపమైన అపహాస్యం. ఇది తరుచుగా దురవగాహనకు లోనవుతూ ఉంటుంది. ఇదొక కళాత్మక రూపం. ఇందులో మానవ లేదా వ్యక్తిగత దోషాలు, అవివేకం, దూషణలు, లోపాలు, ఆక్షేపింపబడతాయి. కొన్నిసార్లు బాగుపరిచే లక్ష్యంతో పరిహాసము, ఎగతాళి, నగుబాటు రూపాలలో మందలింపు ఉంటుంది. సాహిత్యం మరియు నాటకం దీని ప్రధాన వాహికలు, కానీ సినిమాలు, దృశ్యమాధ్యమాలు, రాజకీయ కార్టూన్లలోనూ దీనిని గమనించగలం.

హొరేస్ అభిప్రాయం ప్రకారం - అధిక్షేపకుడు ప్రపంచంలోని ఒక నాగరిక మానవుడు. ప్రతిచోట అతడు మూఢత్వాన్ని, అవివేకాన్ని చూస్తాడు. అయితే వాటిని ఆగ్రహంతో కాకుండా సున్నితమైన హాస్యంతో ఎత్తి చూపుతాడు.

**6.** (a) ఈ క్రింది వాటిని మీ సొంత వాక్యాల్లో ప్రయోగించండి : 2×5=10

(i) తలలో నాలుక

(ii) కృత్యాద్యవస్థ

(iii) ఊచకోత

(iv) అందెవేసిన చేయి

(v) లక్ష్మణరేఖ

www.prepp.in

Prepp
Your Personal Exams Guide

(b) ఈ క్రింది వాటికి సమానార్థక పదాలను రాయండి : 2×5=10

(i) ద్రవ్యం

(ii) కైంకర్యం

(iii) శశకము

(iv) పూజ్యం

(v) ఇంధనం

(c) ఈ క్రింది వాటికి వ్యతిరేకార్థ పదాలను రాయండి : 2×5=10

(i) సన్యాసి

(ii) తెలుపు

(iii) దయ

(iv) ధైర్యము

(v) లోభి

(d) ఈ క్రింది పదాలలో తప్పొప్పులను రాయండి : 2×5=10

(i) అంతర్ధానము

(ii) విధ్య

(iii) చప్పిపోవు

(iv) ఉధ్యమం

(v) వేశము

★ ★ ★



Prepp Your Personal Exam Guide